ప్రపంచంలోకెల్లా అత్యంత సాహసి కుక్క

బాల్టో వాస్తవ కథ



నటాలీ స్టాండిఫోర్డ్

బొమ్మలు : డోనాల్డ్ కుక్

ప్రపంచంలోకెల్లా

అత్యంత సాహసి

కుక్క
నటాలీ స్టాండిఫోర్డ్

బాల్టో వాస్తవ కథ
బొమ్మలు: డోనాల్డ్ కుక్

చాలా సాహసి అయిన ఒక కుక్క

వాస్తవ కథ ఇది .

దాని పేరు బాల్టో .

అది 1925వ సంవత్సరం .

అ నోమ్లో బాల్టో నివసించేది .

నోమ్ ఒక సరిహద్దు పట్టణం .

సంవత్సరంలో చాలా కాలం అది

మంచుతో కప్పి ఉండేది .

బాల్టో స్లెడ్ బండిని నడిపే వ్యక్తి పేరు గున్నార్ .

బాల్టోను తన ప్రధాన కుక్కగా చేసుకున్నాడు గున్నార్ .

జట్టు కంటే ముందు ప్రధాన కుక్క పరిగెడుతుంది .

ముందున్న కుక్క వెనక మిగతా కుక్కలన్నీ పరిగెడతాయి .

అందుకే ప్రధాన కుక్క అత్యంత తెలివైనదిగా , అత్యంత బలమైనదిగా ఉండాలి .

చలికాలంలో ఒక రోజు
నఒక ఘోర సంఘటన జరిగింది.
ఇద్దరు పిల్లలు చాలా
జబ్బుపడ్డారు.

డాక్టరుకి పిల్లల తల్లిదండ్రులు ఫోన్ చేశారు.
ఆ నగరం అంతటికీ అతను ఒక్కడే
డాక్టరు.

పిల్లలను చూసిన డాక్టరు
చాలా ఆందోళన పడ్డాడు.
డిఫ్తీరియా అనే ప్రమాదకరమైన వ్యాధికి
పిల్లలు గురయ్యారు.
ఆ వ్యాధికి అవసరమైన మందు
డాక్టరు దగ్గర లేదు.
మందు ఇవ్వకపోతే పిల్లలు
చనిపోతారు.
మందులు లేకపోతే చాలా మంది
డిఫ్తీరియా బారినపడి చనిపోతారు. మందు త్వరగా సంపాదించాలని
వైద్యుడికి తెలుసు.

అలాస్కాలోని యాంకరేజ్
ఆసుపత్రిలో

ఆ మందు అందుబాటులో ఉంది.

కానీ యాంకరేజ్ 800 మైళ్ల
దూరంలో ఉంది .

యాంకరేజ్ వైద్యులు

మందును రైలు ద్వారా

పంపించారు

కానీ త్వరలోనే ఆ రైలు దట్టమైన
మంచులో చిక్కుకుపోయింది .

ఇంకా 700 మైళ్ల దూరంలో రైలు
ఉంది !



నోమ్ ప్రజలు ఒక సమావేశాన్ని ఏర్పరిచారు. అందరూ చాలా భయపడుతున్నారు.
"రోగులకు ఆ మందు చాలా అవసరం. ఇప్పుడు మనం ఏం చేయాలి?" అని డాక్టర్ అడిగారు. చివరికి ఎవరో అన్నారు,
"కుక్కల బళ్ల రిలే ఆ పని చేయగలదు. రిలేలో ఒక కుక్కల బృందం అలసిపోగానే, ఇంకొకటి సిద్ధంగా ఉంటుంది."
దీంతో గది అంతటా ఉత్సాహపు తరంగాలు వ్యాపించాయి.
ప్రజలకు మందులు అందించడానికి ఇదే అత్యంత వేగవంతమైన మార్గంలా
అనిపించింది.
కానీ డాక్టరు ఆందోళనతోనే ఉన్నాడు. ఇలా చేసినా మందు తెప్పించడానికి కనీసం పదిహేను రోజులు పడుతుంది.
ఇది చాలా ఎక్కువ కాలం.

డాక్టరు చెప్పింది సరైనదే.
కానీ వేరే మార్గం లేదు.
కాబట్టి రేడియో ద్వారా మేయర్ ఒక సందేశం పంపాడు.
“మన నగరాన్ని కాపాడుకోటానికి అత్యుత్తమ డ్రైవర్లు, కుక్కలు కావాలి! దయచేసి సహాయం చేయండి!” అని అతను అన్నాడు.

రేడియోలో మేయర్ మాటలను గున్నార్ విన్నాడు.
తన దగ్గర అత్యుత్తమ కుక్కల బృందం ఉందని తెలుసు. అంతేకాదు, అత్యుత్తమ ప్రధాన కుక్క కూడా ఉంది.
పిల్లలను బాల్టో రక్షిస్తాడు.

ALASKA
NOME
SAFETY
BLUFF
GOLOVIN
SHAKTOOLIK
KOYUKUK
KALTAG
RUBY
TOLOVANA
NENANA
ANCHORAGE

1925 27

N
W
E
S
0
100
200
300
MILES

రైలు నుంచి మందులను మొదట డ్రైవర్ తీసుకున్నాడు . మందు గడ్డకట్టుకునిపోకుండా బొచ్చుతో చుట్టాడు .

రెండవ గమ్యస్థానానికి తన కుక్కలను వీలైనంత వేగంగా తోలాడు .

అతను ఆ ప్రయాణాన్ని సకాలంలో పూర్తి చేశాడు .

He made his run in good time.

కొద్దిసేపటికే బలమైన గాలులు వీచసాగాయి .

గాలి ఇంకా చల్లబడింది .

మంచు తుఫాను వచ్చింది !

అది అత్యంత భయంకరమైన తుఫాను.

అయినా ప్రయాణం కొనసాగింది .

ప్రతి కుక్కల బృందం తరవాతి గమ్యస్థానానికి ఎలాగో చేరుకున్నాయి .

ఒక బృందంలో రెండు కుక్కలు
చలికి చనిపోయాయి.
స్లెడ్కు డ్రైవర్ తనను
కట్టుకున్నాడు.
తుఫానులో బండి లాగటానికి అతను మిగిలిన కుక్కలకు సహాయం
చేశాడు.



[illegible], [illegible]
[illegible].

[illegible]

31 [illegible].

[illegible].

[illegible].

[illegible].

[illegible].

[illegible].

చివరికి , కుక్కల మొరుగుడు
గున్నార్కి వినిపించింది .

మందు వచ్చేసింది !

చిన్న స్టవ్ , కొంత ఆహారంతో
దానిని స్లెడ్ మీద పెట్టాడు .

తరవాత బండికి కుక్కలను
కట్టాడు .

బాల్టో గర్వంగా ముందు

తన కొరడాను గున్నార్
ఝుళిపించాడు .

"ముష్!" అని అతను అరిచాడు .

"ముష్!" అంటే “పద" అని
అర్థం .

మంచు కురుస్తున్న
రాత్రిలోకి ఆ బృందం
పరిగెత్తింది .

మొదట ప్రయాణం బాగానే సాగింది. కానీ అంతలోనే కొట్టుకుని
వస్తున్న మంచు
దారికి అడ్డుపడసాగింది.
మంచులో మెడ లోతు వరకు కుక్కలు కూరుకుపోయాయి.
దాంతో అవి కదలలేకపోయాయి.
కొన్ని ఆందోళన చెందసాగాయి.
కానీ బాల్టో కాదు.
అది ప్రశాంతంగా ఉంది.
ఇది ఇతర కుక్కలకు సహాయపడింది గున్నార్ వాటిని
మంచులోంచి బయటకు తీశాడు.
తరవాత జట్టు
తన ప్రయాణాన్ని కొనసాగించింది.

తరవాత జట్టు గడ్డకట్టిన
నదిని దాటుతోంది .

మంచు మీద కుక్కలు , స్లెడ్

వేగంగా జారాయి .

అయ్యో! స్లెడ్
తిరగబడిపోయింది .

గున్నార్ దానిని మళ్లీ
నిలబెట్టాడు .

కానీ మందు పడిపోయింది !

మందు కోసం గున్నార్ తీవ్రంగా
వెతికాడు .

దట్టంగా ఉన్న మంచులో అతనికి
ఏమీ కనిపించటంలేదు .

కానీ చివరికి అతనికి

మందుల పెట్టె తగిలింది .

దానిని స్లెడ్‌మీద పెట్టాడు .

జట్టు నదిని దాటుతూ ఉంది .

హఠాత్తుగా బాల్టో

ఆగిపోయింది .

"ముష్, బాల్టో !" అని గున్నార్

అరిచాడు .

కానీ బాల్టో అస్సలు ఎందుకు

కదలటం లేదో

అర్థం అయ్యింది .

నది మీద మంచు బద్దలౌతోంది !

ముందుకు వెళ్లి ఉంటే నదిలో

పడిపోయి ,

సరిగ్గా సమయానికి బాల్టో
ఆగిపోయాడు.

"చాలా తెలివైన బాల్టో !" అని
గున్నార్ దానితో అన్నాడు .

అప్పుడు , బాల్టో పాదాలు తడిగా
ఉన్నాయని గున్నార్ గమనించాడు .

అవి గడ్డకట్టినట్లైతే , మళ్లీ
ఎప్పటికీ బాల్టో నడవలేదు .

వెంటనే స్లెడ్ నుండి బాల్టోను
గున్నార్ వేరు చేశాడు [redacted].

పొడి మంచు ఉన్న చోటుకి
బాల్టోని నడిపించాడు
గున్నార్ .

దాని పంజాలను పొడి మంచుతో
రుద్దాడు .

కాసేపటికి పంజాలు
తడారిపోయాయి.

ఇప్పుడు ప్రయాణానికి
బాల్టో మళ్లీ సిద్ధంగా
ఉంది .

పగులుతున్న మంచును
తప్పించటానికి
చుట్టుదారిలో జట్టును
బాల్టో తీసుకుని వెళ్లింది .

చివరికి అవి మళ్లీ గట్టి
నేలను చేరుకున్నాయి .

వారు ఇంకా దారిలోనే
ఉన్నారా ?

ఏమీ తెలియటం లేదు .

మంచు చాలా దట్టంగా కురవడంతో

గున్నార్కి తన చెయ్యి కూడా
కనపడటం లేదు.



కానీ ఈ దారిలో బాల్టో

చాలాసార్లు ప్రయాణం
చేసింది .

ఇప్పుడు అంతా దాని మీదే
ఆధారపడి ఉంది .

చివరకు తుఫాను ఆగింది.
కొంచెం దూరంలో ఉన్న పాయింట్
సేఫ్టీని గున్నార్ చూశాడు.
‘బాల్టో సాధించాడు!’ అనుకున్నాడు గున్నార్.
త్వరగా వెళ్లి మంట దగ్గర చేతులను వెచ్చబరుచుకోవాలని
అనుకుంటున్నాడు.
కానీ పాయింట్ సేఫ్టీలో దీపాలు ఏవీ వెలగటం లేదు.
ఇక్కడి నుంచి మందు తీసుకుని
వెళ్లవలసిన డ్రైవర్ ఏడి?
అతను కనపడలేదు.
అతని కోసం వెతికే సమయం లేదు.
దాంతో గున్నార్, బాల్టో ఆగలేదు. వాళ్లు బాగా అలసిపోయి ఉన్నారు. కానీ రాత్రంతా నోమ్ వైపు
పరిగెడుతూనే ఉన్నారు.

ఇంకొంచెం సేపటికి తెల్లవారుతుంది.

ఆకాశం ఎర్ర రంగు పులుముకుంటోంది.

నోమ్ నగరంలో అందరూ
నిద్రపోతున్నారు.

గున్నార్, అతని బృందం నగరానికి
చేరుకున్నారు.

వాళ్లు సాధించారు!

మొరగలేనంతగా బాల్టో అలసిపోయింది.

విరామం లేకుండా 20 గంటల పాటు అది
ప్రయాణం చేసింది.

వాళ్లు 53 మైళ్లు ప్రయాణం చేశారు!

the medicine to the doctor.

డాక్టరు దగ్గరకు గున్నార్ మందు
తీసుకుని వెళ్లాడు.

డాక్టర్ ఆశ్చర్యపోయాడు.

మందులు రావడానికి 15 రోజులు
పడుతుందని అతను అనుకున్నాడు.

కానీ కేవలం ఐదున్నర రోజుల్లోనే
గున్నార్ దానిని తీసుకుని వచ్చాడు

"ధన్యవాదాలు, గున్నార్! మీరు ఒక
హీరో!" అని డాక్టర్ అన్నారు.

“కాదు, అసలు హీరో బాల్టో. అది
లేకపోతే ఈ పని చెయ్యగలిగేవాడిని
కాదు," అని గున్నార్ అన్నాడు.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

DAILY PAPER
NOME SAVED!
SLED DOG BRAVES BLIZZARD, DELIVERS DIPHTHERIA MEDICINE!
NOME, ALASKA

[illegible]

[illegible]

[illegible]

ఒక సంవత్సరం తరవాత న్యూయార్క్ ప్రజలు

బాల్టో విగ్రహాన్ని ప్రతిష్ఠించారు .

ఇప్పటికీ సెంట్రల్ పార్క్లో ఉంది .

చాలా మంది పిల్లలు ఆ విగ్రహం మీద ఆడుకుంటారు .

ప్రపంచంలోకెల్లా అత్యంత సాహసి కుక్కగా బాల్టోను వాళ్లు గుర్తుంచుకుంటారు !



అయిపోయింది